సాక్షి సంగారెడ్డి

సోమవారం । 15 । మే । 2023



భళా.. బాలసంస్కార్ 8లో

ఆటలు, ఆచారాలు, వ్యవహారాలతో పాటు క్రీడలు, తదితర అంశాలపై చిన్నారులకు మెళకువలు నేర్పించేందుకు సిద్దిపేట వ్యాస మహర్షి యోగా సొసైటీ బాల సంస్కార్ కృషి చేస్తోంది.



ఆదమరిస్తే అంతే..

అందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదుట మురుగు నిల్వ ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 9లో

అందరికీ నెగెటివ్

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం ముగ్గురికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు చేశారు. అందులో అందరికీ నెగెటివ్ వచ్చిందని టెస్టుల నిర్వాహకుడు మనోహర్ తెలిపారు. ఆర్టీపీసీఆర్ టెస్టులు చేయలేదన్నారు.

న్యూస్‌రీల్

ఆలయ సందర్శన



పూజలో కలెక్టర్ దంపతులు

సంగారెడ్డిటౌన్: సంగారెడ్డి పట్టణ శివారులోని వైకుంఠపురంలో ఆదివారం హనుమజ్జయంతి వైభవంగా నిర్వహించారు. కలెక్టర్ డాక్టర్ శరత్ స్వామివారిని దర్శించుకొని పూజ చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు వరదాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి ఉదయం పంచామృతాలతో ప్రత్యేక అభిషేకం, హోమం, సుందరకాండ పారాయణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

బోరంచ నల్లపోచమ్మ ఆలయంలో భక్తుల కిటకిట



అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలో భక్తులు

మనూరు(నారాయణఖేడ్): బోరంచ నల్లపోచమ్మ ఆలయం ఏడువారాల జాతర కొనసాగుతోంది. మూడో ఆదివారం ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు భారీగా తరలి వచ్చిన అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి బోనాల సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ ఎండోమెంట్ అధికారులు వసతులు కల్పించారు.

జాతీయ ఉత్తమ సామాజిక సేవా అవార్డు ప్రదానం



అవార్డు అందుకుంటున్న రామకృష్ణ

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): జాతీయ ఉత్తమ సామాజిక సేవా అవార్డును మాజీ మంత్రి పుష్పలీల, ఏసీపీ రాందాస్ చేతుల మీదుగా అందుకున్నట్లు మండల పరిధిలోని నిజాంపూర్(కే)ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు పొట్రు రామకృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మదర్స్ డే పురస్కరించుకొని వల్లూరి ఫౌండేషన్ విద్యారంగంలో తాను చేసిన సేవలకు గుర్తించి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారన్నారు. బంగారు నంది విగ్రహంతో పాటుగా మేమంటోను అందజేసి ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. కార్యక్రమానికి రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారన్నారు. సమాజంలో అమ్మ పాత్ర చాలా గొప్పదని, సమాజంలో గొప్పవారు కావటానికి విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారని తెలిపారు. ఎమ్మెల్సీ రఘోత్తమ రెడ్డి, మండల విద్యాధికారి అంజయ్య, నిజాంపూర్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ స్వప్న, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించినట్లు చెప్పారు. వల్లూరి ఫౌండేషన్ గ్రూప్ చైర్మన్ శ్రీనివాస్ రాజుకు ఉపాధ్యాయుడు రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

కేతకిలో భక్తుల పూజలు



కేతకి ఆలయంలో భక్తుల సందడి

ఝరాసంగం(జహీరాబాద్): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం సెలవురోజు కావటంతో తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. భక్తులు అమృత గుండంలో పుణ్యస్నానాలు ఆచరించి, గుండంలోని జలలింగానికి పూజలు చేశారు. అనంతరం పార్వతీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. స్వామి వారి ప్రత్యేక పూజల్లో భాగంగా అభిషేకం, ఆకు పూజ, గుండం పూజ, వాహన తదితర పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

ట్రిపుల్‌ఆర్ ముందడుగు

ఉమ్మడి జిల్లాకే ఫస్ట్ చాన్స్

తొలి విడత రోడ్డు నిర్మాణం ఇక్కడే	ఇప్పటికే త్రీడీ నోటిఫికేషన్ రిలీజ్



తేలనున్న భూసేకరణ లెక్క

గజ్వేల్: ఉమ్మడి జిల్లాకు రీజినల్ రింగ్‌రోడ్డు (ట్రిపుల్‌ఆర్) తొలిచాన్స్ దక్కినట్లే. ఫస్ట్‌ఫేస్‌లో తూప్రాన్-సంగారెడ్డి మార్గంలో సుమారు 60 కిలో మీటర్ల రోడ్డు నిర్మించనున్నారు. అయితే పూర్తిస్థాయి త్రీడీ నోటిఫికేషన్ వెలువడితే భూసేకరణ.. పరిహారం లెక్కలు తేలనున్నాయి.

మూడు జిల్లాల్లో..

- ఉమ్మడి మెదక్ జిల్లాలోని సిద్దిపేట, మెదక్, సంగారెడ్డిలో ట్రిపుల్‌ఆర్ పనుల క్షేత్రస్థాయి కార్యాచరణ మొదలైంది.
- రీజినల్ రింగు రోడ్డు 110 కిలో మీటర్లలో విస్తరించనున్నారు. దీని కోసం 14 మండలాల్లో 73కిపైగా గ్రామాల్లో భూసేకరణ జరగనుంది.
- జగదేవ్‌పూర్-గజ్వేల్-తూప్రాన్-నర్సాపూర్-సంగారెడ్డి మీదుగా కంది వరకు రోడ్డు విస్తరించనున్నారు.
- ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి కాగా త్రీడీ గెజిట్ నోటిఫికేషన్ జారీ కావాల్సి ఉంది.

భూ సేకరణ మరింత వేగం

గజ్వేల్ డివిజన్‌తోపాటు ఉమ్మడి జిల్లాలోని పలుచోట్ల ట్రిపుల్‌ఆర్‌కు సంబంధించి పూర్తిస్థాయి త్రీడీ నోటిఫికేషన్ త్వరలో వెలువడనున్నది. ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు. నోటిఫికేషన్ విడుదలైతే భూసేకరణ మరింత వేగంగా ముందుకు సాగనుంది. రైతులకు నష్ట పరిహారం అందించే అవకాశమూ ఉంది.

- విజయేందర్‌రెడ్డి, గజ్వేల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

పరిహారం ఎలా?

పరిహారం పంపిణీకి 2013 చట్టం ప్రకారం ముందుకెళ్తారా? ఇతర మార్గాలను అనుసరిస్తారా? అనేది తేలాల్సి ఉంది.

- తూప్రాన్, నర్సాపూర్, సంగారెడ్డి డివిజన్ల పరిధిలో మరో 700 ఎకరాలకుపైగా భూమి సేకరించనున్నారు. సంగారెడ్డి, అందోల్, జోగిపేట ప్రాంతాలకు చెందిన పాక్షిక నోటిఫికేషన్ ఇటీవలే వెలువడింది.
- గజ్వేల్ డివిజన్ పరిధిలోని జగదేవ్‌పూర్ మండలం పీర్లపల్లి, ఇటిక్యాల, అలిరాజపేట, మర్కూక్ మండలం అంగడికిష్టాపూర్, చేబర్తి, ఎర్రవల్లి, పాములపర్తి, గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్, ముట్రాజ్‌పల్లి, సంగాపూర్, మక్తమాసాన్‌పల్లి, బంగ్లావెంకటాపూర్, వర్గల్ మండలం మైలారం, జబ్బాపూర్, నెంటూర్, రాయపోల్ మండలం బేగంపేట, ఎల్కల్ గ్రామాల్లో 980 ఎకరాల భూమి సేకరించనున్నారు.

తూప్రాన్ టు సంగారెడ్డి

- తొలివిడత రోడ్డు నిర్మాణం ఉమ్మడి జిల్లాలోనే ప్రారంభించాలని నేషనల్ హైవే అథారిటీ (జాతీయ రహదారుల సంస్థ) నిర్ణయించింది.
- ముందుగా తూప్రాన్ టు సంగారెడ్డి వరకు 60 కిలో మీటర్ల రోడ్డు నిర్మించనున్నారు.
- ఇదే కార్యాచరణను అధికారులు ట్రిపుల్‌ఆర్ ఉత్తర భాగంలోని ఇతర డివిజన్లకు వర్తింపజేయనున్నారు.

ఘనంగా బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న గిరిజనులు

సంగారెడ్డి మున్సిపాలిటీ: బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం పుల్కల్ మండలం లాల్ సింగ్ నాయక్ తండాలో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్ మాట్లాడారు. లంబాడాల హక్కుల సాధనకు గిరిజన సంక్షేమ సంఘం 14 ఏళ్లుగా ఎన్నో పోరాటాలు చేశామన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించాలని 2012లో 48 గంటల ఉపవాస దీక్ష, 2014లో వంద కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టమన్నారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేందర్ నాయక్, గిరిజన సంక్షేమ సంఘం జిల్లా నాయకులు రాథోడ్, రామ్ చందర్ నాయక్, బ్యాతోల్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం అందోల్ నియోజకవర్గ అధ్యక్షుడు దినేష్ నాయక్, లాల్ సింగ్ నాయక్ తండా గిరిజన సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షుడు నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ బహిరంగ సభ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న చాడ వెంకట్‌రెడ్డి

హుస్నాబాద్: హుస్నాబాద్‌లో సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. పట్టణంలోని బస్ డిపో గ్రౌండ్‌లో ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను ఆదివారం ఆపార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి పరిశీలించారు. సుమారు 30 వేల మంది సభకు హాజరవుతారని ఆయన చెప్పారు. సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్, నాయకులు గడిపె మల్లేశ్, కొయ్యడ సృజన్ కుమార్, జాగిరి సత్యనారాయణ, కొమ్ముల భాస్కర్, జనార్దన్ తదితరులు ఉన్నారు.

ఐకేపీ వీఓఏల సమస్యను వెంటనే పరిష్కరించాలి



కుటుంబ సభ్యులతో కలిసి సమ్మె చేస్తున్న ఐకేపీ వీఓఏలు

కొండాపూర్(సంగారెడ్డి): ఇందిరా క్రాంతి పథకంలో పనిచేస్తున్న వీఓఏల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వీఓఏల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఐకేపీ వీఓఏలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కుటుంబ సభ్యులతో కలిసి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం ఐకేపీ వీఓఏలు గత 38 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. నెలకు రూ.3900 గౌరవ వేతనంతో కుటుంబాలను ఏ విధంగా పోషిస్తామని ప్రశ్నించారు. వీఓఏలకు కనీస వేతనంగా రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు ఉద్యోగ భద్రత, బీమా సౌకర్యం కల్పించాలన్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమం కొనసాగిస్తామని, వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సమ్మెలో ఐకేపీ వీఓఏలు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మల్లన్న సన్నిధిలో భక్తుల రద్దీ

కొమురవెల్లి మల్లన్న సన్నిధి ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారిని సుమారు 10 వేల మంది దర్శించుకున్నారు. కేశఖండ, అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడిబియ్యం, గంగిరేణి చెట్టు వద్ద ముడుపులు చెల్లించుకున్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత కుటుంబ సమేతంగా మల్లన్నను దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు మహాదేవుని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

- కొమురవెల్లి(సిద్దిపేట)

క్రీడలపై యువత ఆసక్తి పెంచుకోవాలి

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



ట్రోఫీ అందుకున్న క్రీడాకారులతో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు): విద్యార్థి దశ నుంచే యువత క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. జిన్నారంలో నెల రోజులు నిర్వహిస్తున్న జీఎంఆర్ ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే నగదు బహుమతి, ట్రోఫీలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు. గ్రామీణ యువతను క్రీడల్లో ప్రోత్సహించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. శిక్షణను పొంది యువకులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చాలన్నారు. క్రీడలను అభివృద్ధి చేసేందుకు ప్రతీ గ్రామంలో ప్రభుత్వం క్రీడాప్రాంగణాలను ఏర్పాటు చేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశంగౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వైభవంగా హనుమజ్జయంతి

పంచముఖ హనుమాన్‌కు లక్ష తమలపాకులతో అర్చన



విశేష అలంకరణలో పంచముఖ అంజనేయ స్వామి



అన్నదాన కార్యక్రమానికి విరాళం ఇస్తున్న నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరుటౌన్: పటాన్‌చెరు పరిధిలో హనుమాన్ జయంతి వైభవంగా జరిగింది. పట్టణంలోని శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం, టోల్‌గేట్ సమీపంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచముఖ హనుమాన్ దేవాలయంలో ఉదయం 6 గంటలకు స్వామివారికి పంచామృత అభిషేకం, లక్ష తమలపాకులతో అర్చన చేశారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ స్వామి వారిని దర్శించుకొని, అన్నదాన కార్యక్రమానికి రూ.50 వేలు విరాళంగా అందజేశారు. ఆలయ అధ్యక్షుడు విరుపాక్ష, సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్, బీజేపీ నేత, అమీన్‌పూర్ కౌన్సిలర్ ఎడ్ల రమేశ్, పటాన్‌చెరు సీఐ వేణుగోపాల్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.


నాచగిరి.. భక్తజన సిరి



వర్గల్(గజ్వేల్): నాచగిరి క్షేత్రం ఆదివారం భక్తులతో పోటెత్తింది. దంపతులు భక్తిశ్రద్ధలతో సత్యదేవుని వ్రతమాచరించారు. గర్భగుడిలో స్వామివారిని దర్శించుకుని తరించారు. ఆలయ సిబ్బంది భక్తులకు ఇబ్బంది కలగకుండా పర్యవేక్షించారు. క్షేత్రంలో 5 కల్యాణాలు, 19 అభిషేకాలు, 26 సత్యనారాయణ వ్రతాలు జరగగా, 3000 మందిపైగా భక్తులు నాచగిరీశుని దర్శించుకున్నట్లు ఆలయ సీనియర్ అసిస్టెంట్ సుధాకర్‌గౌడ్ తెలిపారు.

కొత్త సారథి ఎవరు?

- కొద్ది నెలల క్రితమే ముగిసిన ప్రస్తుత అధ్యక్షుడి పదవీకాలం
- త్వరలో ప్రకటిస్తారంటున్న బీజేపీ వర్గాలు
- నాయకుల నుంచి అభిప్రాయ సేకరణ
- సమర్థవంతమైన నేతకు పదవి దక్కే అవకాశం



సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి : బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా కొత్త వారిని నియమించనున్నారు. ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న నరేందర్‌రెడ్డి పదవీకాలం కొన్ని నెలల క్రితమే ముగిసింది. దీంతో కొత్త వారిని ఈ పదవిలో నియమించే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎన్నికలు దగ్గరలో ఉన్న నేపథ్యంలో పార్టీ రాష్ట్ర నాయకత్వం త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ఎలాగైనా అధికారం చేజిక్కించుకునేందుకు ఉవ్విళ్లూరుతున్న కమలనాథులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా నిరుద్యోగమార్చ్ వంటి ప్రత్యేక నిరసన కార్యక్రమాలను చేపట్టింది. జిల్లా విషయానికి వస్తే ఆ ఉత్సాహం కనిపించడం లేదు. జిల్లాలో దాదాపు అన్ని నియోజకవర్గాల్లో సరైన నాయకత్వ సమస్యను ఎదుర్కొంటున్న బీజేపీ, ఉన్న నేతలను సమన్వయం చేయగలిగే సత్తా ఉన్న వారిని జిల్లా అధ్యక్షుడిగా నియమించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

వరుస వైఫల్యాలు..

జిల్లాలో బీజేపీ కార్యక్రమాల విషయంలో వైఫల్యాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. ఇటీవల పార్టీ జిల్లా కొత్త కార్యాలయం ప్రారంభ కార్యక్రమం నిర్వహణ తీరు తీవ్ర విమర్శలకు దారితీసింది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఇతర జాతీయ, రాష్ట్ర నేతలు హాజరుకానున్న కార్యక్రమం నిర్వహణను జిల్లా నాయకత్వం పూర్తిగా గాలికొదిలేయడం అప్పట్లో రాష్ట్ర నాయకత్వాన్ని ఆగ్రహానికి గురిచేసింది. ఈ కార్యక్రమం నిర్వహణ లోపాల విషయంలో బండి సంజయ్ తీవ్ర స్థాయిలో మందలించడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తాజాగా టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీలను నిరసిస్తూ నిర్వహించిన నిరుద్యోగమార్చ్ కార్యక్రమం కూడా ఆశించిన మేరకు విజయవంతం కాలేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఏ నియోజకవర్గం నుంచి కూడా పెద్దగా పార్టీ శ్రేణులు తరలిరాలేదు. మరోవైపు ఆదేశాల మేరకు నిర్వహించే కార్యక్రమాలు కూడా జిల్లా నాయకత్వం మమ అనిపిస్తుండటం కూడా పార్టీ శ్రేణుల్లో ఆశించిన మేరకు ఉత్సాహాన్ని నింపలేకపోతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

సమన్వయ లోపాలు..

జిల్లాలో ఒకటీ రెండు చోట్ల మినహా మిగిలిన నియోజకవర్గాల్లో బీజేపీ నాయకత్వ సమస్యను ఎదుర్కొంటోంది. ఎమ్మెల్యేగా గెలిచే స్థాయి నాయకులు లేరు. అసలే అంతంత మాత్రంగా ఉన్న నాయకత్వంలో అంతర్గత కుమ్ములాటలు ఆ పార్టీ పరువును రచ్చకీడుస్తున్నాయి. ఆ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు పలుమార్లు బహిరంగంగానే బాహాబాహీకి దిగిన ఘటనలు పార్టీ పరువును బజారున పడేసేలా చేశాయి. ఇలా ఉన్న నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేయడంలో జిల్లా నాయకత్వం పూర్తిగా విఫలమవుతోందనే భావన వ్యక్తమవుతోంది. ఎన్నికలకు కొద్ది నెలలే ఉండటంతో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకోగలిగే నేతలకు పార్టీ పగ్గాలు అప్పగించే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. జిల్లా అధ్యక్షులుగా ప్రధానంగా మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్, సంగారెడ్డి నియోజకవర్గం ఇన్‌చార్జి రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్‌గౌడ్, రాష్ట్ర నాయకుడు అంజిరెడ్డి వంటి నేతల పేర్లు వినిపిస్తున్నాయి. వీరు కాకుండా మరో నేతకు పదవి దక్కే అవకాశం లేకపోలేదనే అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. కాగా జిల్లా అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలనే దానిపై పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే అభిప్రాయ సేకరణ కూడా చేపట్టింది. జిల్లా నాయకత్వ మార్పు ఉంటుందని, త్వరలోనే కొత్త అధ్యక్షుడిని ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు పార్టీ నాయకులు పేర్కొంటున్నారు.

భళా.. బాలసంస్కార్

- చిన్నారుల్లో వెల్లివిరుస్తున్న సృజనాత్మకత
- అలరిస్తున్న ప్రత్యేక శిక్షణ శిబిరం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): మారుతున్న అలవాట్లు, పెరిగిన సాంకేతికత చిన్నారులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. టీవీ, సెల్‌ఫోన్‌లకు బానిసలై మానసికంగా, శారీరకంగా అనారోగ్యానికి గురవుతున్నారు. చిన్నారులను శక్తివంతులుగా తయారు చేసేందుకు సిద్దిపేట వ్యాస మహర్షి యోగా సొసైటీ బాల సంస్కార్ కృషి చేస్తోంది. ఆటలు, ఆచారాలు, వ్యవహారాలు, పాటలు, క్రీడలు, తదితర అంశాలపై చిన్నారులకు మెళకువలు నేర్పించేందుకు పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తోంది. మే 1 నుంచి ప్రారంభమైన ఈ శిక్షణ విజయవంతంగా కొనసాగుతోంది. ప్రతీ రోజు ఉదయం 8.30గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు కొనసాగుతున్న శిబిరంలో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు.


శిబిరానికి హాజరైన చిన్నారులు

శిక్షణ అంశాలు..

- పిల్లలు సమయాన్ని సద్వినియోగం చేయడం, తోటి వారికి సహాయ పడటం, దేశంపై ప్రేమ, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించేలా శిక్షణ అందిస్తున్నారు.
- ఉదయం 8.30గంటల నుంచి వివిధ అంశాలపై వ్యాసమహర్షి సొసైటీ సభ్యులు విడతల వారీగా చిన్నారులకు శిక్షణ అందిస్తున్నారు.
- దేశ సంస్కృతి, సంప్రదాయాలు, పండగల ప్రాముఖ్యతపై వివరించడం, నీతి కథలు తదితర అంశాల్లో నిపుణులతో శిక్షణ అందిస్తున్నారు.
- విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేలా కథలు చెప్పడం, హ్యాండ్ రైటింగ్‌లో నైపుణ్యం సాధన చేయిస్తున్నారు.
- సృజనాత్మకతను పెంపొందించేందుకు డ్రాయింగ్, పెయింటింగ్, తీసేందుకు చిత్రలేఖనంలో మెళకువలు నేర్పిస్తున్నారు.
- శారీరకంగా శక్తివంతులు చేయడానికి యోగా, సంప్రదాయ నృత్యం, కోలాటం, వివిధ రకాల గేమ్స్‌ను ఆడిస్తున్నారు.
- జ్ఞాన శక్తిని పెంపొందించేందుకు శ్లోకాలు, జాతీయ గీతాలు, జానపద గేయాలను కంఠస్తం చేయిస్తున్నారు.
- వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్యక్షుడు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సతీష్, ఆర్గనైజర్ తోట సంధ్య, ఉపాధ్యాయులు గంగాపురం శ్రీనివాస్, రవి, యాదగిరి (డ్రాయింగ్), విజయలక్ష్మి (భగవద్గీత), శశిధర్ శర్మ (మ్యూజిక్), రాజేష్ (డ్యాన్స్), పూజ, మనీషా ఆధ్వర్యంలో శిక్షణ అందిస్తున్నారు.

డ్రాయింగ్ నేర్చుకున్నా



శిబిరంలో ప్రతీ రోజు గేమ్స్, మోరల్ స్టోరీస్, యోగా నేర్పిస్తున్నారు. డ్రాయింగ్‌లో మెళకువలపై టీచర్లు శిక్షణ అందిస్తున్నారు. ఇంతకుముందుకు కన్నా ఇప్పుడు బాగా బొమ్మలు వేస్తున్నా. ప్రతీ రోజు రావడం సంతోషంగా ఉంది.

– రాజారవిచంద్ర, 3వ తరగతి

యోగా చేస్తున్నా



వేసవి శిబిరానికి జరవుతున్నా. టీచర్లు యోగాసనాలపై చాలా బాగా నేర్పిస్తున్నారు. ప్రస్తుతం అన్నిరకాల ఆసనాలను తేలికగా వేయగలుగుతున్నా.

– జి.రుద్రాంశ్, 5వ తరగతి

చిన్ననాటి నుంచే నేర్పించాలి



చిన్ననాటి నుంచే సంస్కృతి, సంప్రదాయాలను చిన్నారులకు నేర్పించాలి. దీంతో విద్యార్థుల్లో దేశ భక్తి, ఇతరులకు సాయం చేసే గుణం పెంపొందుతాయి. బాల సంస్కార్ పేరుతో నిర్వహిస్తున్న శిబిరంలో చిన్నారులకు అనేక అంశాలపై ఉచిత శిక్షణ అందిస్తున్నాం.

– నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, వ్యాసమహర్షి యోగా సొసైటీ అధ్యక్షుడు

క్లుప్తంగా

వడదెబ్బతో ఆర్టీసీ డ్రైవర్‌కు అస్వస్థత


కంట్రోలర్ గదిలో విశ్రాంతి తీసుకుంటున్న డ్రైవర్ మొహినోద్దీన్

హుస్నాబాద్: ఎండదెబ్బకు ఆర్టీసీ డ్రైవర్ అస్వస్థతకు గురయ్యాడు. సంగారెడ్డి డిపోకు చెందిన హన్మకొండ నుంచి వయా హుస్నాబాద్ మీదుగా సంగారెడ్డికి వెళుతోంది. ఈ క్రమంలో హుస్నాబాద్‌కు చేరుకోగానే ఎండ వేడిమికి బస్ డ్రైవర్ మొహినోద్దీన్ అస్వస్థతకు గురయ్యాడు. బస్సును నడపలేక హుస్నాబాద్ బస్టాండ్‌లో నిలిపి కంట్రోలర్ గదిలో విశ్రాంతి తీసుకున్నాడు. దీంతో సంగారెడ్డికి వెళ్లాల్సిన పది మంది ప్రయాణికులను ఆర్టీసి సిబ్బంది మరో బస్సులో పంపించారు.

అనారోగ్యంతో తెలుగు పండిత్ మృతి


రామకృష్ణ (ఫైల్)

వర్గల్(గజ్వేల్): వర్గల్ మండలం గౌరారం జెడ్పీహైస్కూల్ తెలుగు పండిట్ డాక్టర్ పార్నంది రామకృష్ణ(47) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. సిద్దిపేట జిల్లా తొగుటకు చెందిన రామకృష్ణ 2002 జనవరిలో తెలుగు పండిట్‌గా ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టారు. 2018లో గౌరారం హైస్కూల్‌కు బదిలీపై వచ్చారు. రెండేళ్ల క్రితం 'మాళి త్రయం' సాహిత్యంపై పరిశోధన చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ సాధించారు. 2021 సెప్టెంబర్ 5న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. మాతృప్రేమ తదితర రచనలు చేశారు. ఆయన మృతిపై వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, సర్పంచ్ వినోద, స్కూల్ హెచ్‌ఎం, ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు.

టిప్పర్ల స్వాధీనం


గ్రామస్తులు పట్టుకున్న టిప్పర్‌లు, జేసీబీ

పాపన్నపేట(మెదక్): అసైన్డ్ భూమి నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్న మూడు టిప్పర్‌లు, జేసీబీని ఆదివారం గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. మండలంలోని కుర్తివాడ–మిన్‌పూర్ శివారులో మట్టిని తరలిస్తుండగా మిన్‌పూర్ గ్రామస్తులు, బీఆర్‌ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాబర్ పట్టుకొని పాపన్నపేట పోలీసులకు అప్పగించారు.

మందుబాబుల ఆగడాలు



కల్హేర్(నారాయణఖేడ్): మందు బాబుల ఆగడాలు మితిమీరుతున్నాయి. సిర్గాపూర్ మండల కేంద్రంలో మద్యం షాపు పక్కనే పర్మిట్ రూం ఉండడంతో ఇష్టారీతిన గొడవలకు దిగుతున్నారు. నారాయణఖేడ్ ప్రధాన రహదారిని ఆనుకొని ఈ మద్యం షాపు ఉండడం, తాగిన మైకంలో మందుబాబులు వాహనదారులతో ఘర్షణకు దిగుతున్నారని ఆరోపణలున్నాయి. దీనిపై ఖేడ్ ఎక్సైజ్ సీఐ మహేష్‌ను వివరణ కోరగా.. మద్యం షాపు వద్ద పర్మిట్ రూంకు అనుమతి ఉందని తెలిపారు.

ఇంటి నిండా కష్టాలే

దాతల సాయం కోసం ఎదురుచూపు

జోగిపేట(అందోల్): కొడుకులు చేతికొచ్చారని సంతోష పడాలో... వారు దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని బాధపడాలో తెలియని పరిస్థితి ఆ తండ్రిది. అందోలు మండలం కన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన ఈశ్వరయ్య భార్య చనిపోయింది. పెద్ద కొడుకు మహేష్‌కు రెండు కిడ్నీలు చెడిపోవడంతో అనారోగ్యంతో బాధపడుతున్నాడు. చిన్న కొడుకు రమేశ్‌కు ఎలుక కరవడంతో ఇన్‌ఫెక్షన్ అయి కాలు తీసే పరిస్థితికి వచ్చింది. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న మహేష్‌కు గ్రామంలోని ఆర్‌ఎంపీలు మచ్చేందర్, సంగమేశ్వర్ ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. ఇటీవల ఈశ్వరయ్యకు పక్షవాతం రావడంతో గ్రామంలోనే చికిత్స పొందుతున్నాడు. మెరుగైన చికిత్స కోసం పెద్దాస్పత్రికి తీసుకువెళ్లే స్తోమత లేక, ఆపన్న హస్తం అందించే వారి కోసం ఈశ్వరయ్య ఆశగా ఎదురు చూస్తున్నాడు.


ఆర్థికసాయం అందజేస్తున్న స్థానికులు

దాతల సాయం..

అమెరికాలో ఉంటున్న గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి విషయం తెలుసుకొని రూ.15వేల ఆర్థిక సాయం అందించాడు. గ్రామానికి చెందిన ఎస్‌ఆర్ నగర్ పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐ స్వప్న రూ.10వేలను ఈశ్వరయ్య కుటుంబానికి అందజేసింది. దాతలు ముందుకు వచ్చి తమను ఆదుకోవాలని, 9441245664 ఫోన్ నంబరులో సంప్రదించాలని కోరుతున్నారు.

తిరుపతి రోడ్డు ప్రమాదంలో టేక్మాల్ వాసి దుర్మరణం


రమావత్ పారిబాయి (ఫైల్)

టేక్మాల్(మెదక్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మెదక్ జిల్లా టేక్మాల్ మండలానికి చెందిన మహిళ మృతిచెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని షాబాద్ తండా పంచాయతీ పరిధిలోని నల్లకుంటతండాకు చెందిన 18 మంది ఈ నెల 12న తిరుపతి వేంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లారు. దర్శనం ముగించుకొని 13 ఆదివారం మధ్యాహ్నం తిరిగి కొండపై నుంచి కిందికి వస్తుండగా అలిపిరి ప్రాంతంలో వీరి తూఫాన్ వాహనం అదుపుతప్పి బోల్తాపడింది.


ప్రమాద స్థలంలో..

ప్రమాదంలో వాహనంలో ఉన్న రమావత్ పారిబాయి(68) అక్కడికక్కడే మృతిచెందింది. గాయాలైన వారిని ఆస్పత్రిలో చేర్పించినట్లు సమాచారం.

గిరిజనుల రిజర్వేషన్ తొలగించేందుకు కుట్ర


అభివాదం చేస్తున్న గిరిజన సంఘాల నాయకులు

హుస్నాబాద్: కేంద్ర ప్రభుత్వం గిరిజనుల రిజర్వేషన్ తొలగించేందుకు కుట్ర పన్నుతుందని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.రూప్‌సింగ్ ఆరోపించారు. ఆదివారం పట్టణంలో హుస్నాబాద్ నియోజకవర్గ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూప్‌సింగ్ మాట్లాడుతూ.. అత్యధికంగా గిరిజనులు నివసిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గంలో నవ సమాజ నిర్మాణానికి గిరిజనులు ఏకం కావాలన్నారు. గిరిజన ప్రజలను మేలుకొల్పడానికి గిరిజన సమస్యల పరిష్కారం కోసం ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తండాలు, గూడాలను సీఎం కేసీఆర్ గ్రామ పంచాయతీలుగా ప్రకటించారని తెలిపారు. హైదరాబాద్ నగరం బంజారాహిల్స్‌లో రూ.50కోట్లతో బంజారాభవన్ నిర్మించి బంజారుల ఆత్మ గౌరవాన్ని కాపాడారని కొనియాడారు. హుస్నాబాద్ పట్టణంలో గిరిజనుల కోసం బంజారా భవన్ నిర్మాణానికి రూ.3కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే సతీశ్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో హుస్నాబాద్ నియోజకవర్గస్థాయిలో భారీ గిరిజన ఆత్మీయ సమ్మేళన సభను నిర్వహించనున్నట్లు రూప్‌సింగ్ వెల్లడించారు. సమావేశంలో కాకతీయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ గుగులోతు వీరన్ననాయక్, కైలునాయక్, భూక్య వీరన్ననాయక్, తిరుపతినాయక్, రాజునాయక్, డి.తిరుపతినాయక్, కృష్ణనాయక్, సత్యంనాయక్, భిక్షపతినాయక్, మోతిలాల్‌నాయక్, జవహర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ఒకరి మృతి, ముగ్గురికి గాయాలు

వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఓ వ్యక్తి మృతిచెందగా, ముగ్గురు గాయపడ్డారు.

బైక్ అదుపుతప్పి..


మధు (ఫైల్)

మర్కూక్(గజ్వేల్): బైక్ అదుపు తప్పి చెట్టును ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని పాములపర్తి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మధు, కార్తీక్ ఇద్దరు శనివారం రాత్రి బయటకు వెళ్లి వస్తామని కుటుంబీలకు చెప్పి బైక్‌పై వెళ్లారు. గ్రామ సమీపంలో కొండపోచమ్మసాగర్ కాల్వ వద్ద బైక్ అదుపు తప్పి చెట్టును ఢీకొంది. ప్రమాదంలో మధు తలకు తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతిచెందాడు. తీవ్ర గాయాలులైన కార్తీక్‌ను ఆర్వీఎం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ హరీష్ తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని..

చేర్యాల(సిద్దిపేట): ట్రాక్టర్‌ను బైక్ ఢీకొన్న ఘటనలో యువకుడు గాయపడ్డాడు. ఈ ఘటన ఆదివారం పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం దూల్మిట్ట మండలం కూటిగల్‌కి చెందిన కల్లాటి శ్రీకాంత్ ఓ వివాహ వేడుకకు హాజరయ్యేందుకు బైక్‌పై వెళుతుండగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వద్ద ఎదురుగా ట్యాంకర్‌తో వస్తున్న ట్రాక్టర్‌ను ఢీకొన్నాడు. ఘటనలో శ్రీకాంత్ తల, కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.


గాయపడిన శ్రీకాంత్

వాహనం ఢీకొని..

జహీరాబాద్ టౌన్: మొగుడంపల్లి మండలం రాయిపల్లి తండా శివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. రాయిపల్లి తండాకు చెందిన కిషన్ మొగుడంపల్లి– జహీరాబాద్ రోడ్డుపై బైక్ వెళుతుండగా ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ఢీకొట్టింది. తీవ్రగాయాలైన కిషన్‌ను జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య


సుజాత (ఫైల్)

చేగుంట(తూప్రాన్): కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మాసాయిపేట మండలం రామంతపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ ప్రకాశ్‌గౌడ్ వివరాల ప్రకారం.. తూప్రాన్ మండలం లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన సుజాత(32)కు మాసాయిపేట మండలం రామంతపూర్‌కు చెందిన దానొల్ల శ్రీనివాస్‌తో 14 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. కొద్ది రోజులుగా దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో మనస్తాపం చెందిన సుజాత శనివారం అర్ధరాత్రి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, మృతురాలి తల్లి సుశీల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ప్రకాశ్‌గౌడ్ తెలిపారు.

దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతిగా విశ్వానందగిరి మహరాజ్

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని హద్నూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతిగా విశ్వానందగిరి మహరాజ్‌కు ఘనంగా పట్టాభిషేకం నిర్వహించారు. మూడు రోజులుగా ఆశ్రమంలో పట్టాభిషేకానికి సంబంధించి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. రుద్రహోమం, పూర్ణాహుతి, ధర్మసభ అనంతరం విశ్వానంద మహరాజ్‌కు పట్టాభిషేకం చేశారు. కార్యక్రమానికి శ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహరాజ్, వీరేశ్వర శివాచార్యస్వామి, సంగ్రాం మహరాజ్, శివయోగి శివాచార్యస్వామి, అంబికా శివయోగి స్వామి, చంద్రశేఖర శివాచార్యస్వామి, గంగాధర శివాచార్యస్వామి, బసవలింగస్వామి తదితర పీఠాధిపతులు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ఈదులపల్లి శివకుమార్, నాయకులు రాజ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు.


పట్టాభిషేకం చేస్తున్న పీఠాధిపతులు

చికిత్స పొందుతున్న ముగ్గురి మృతి

వేర్వేరు ఘటనల్లో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురు మృతిచెందారు.


బాల్‌రాజ్ (ఫైల్)

రామాయంపేట(మెదక్): రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని దంతేపల్లి గ్రామానికి చెందిన చాకలి బాల్‌రాజ్ (38) రెండు రోజుల క్రితం కామారెడ్డి జిల్లా రాజంపేట సమీపంలో బైక్ అదుపుతప్పి చెట్టుకు ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబసభ్యులు గాంధీ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

కుక్కను తప్పించబోయి..


శివకుమార్ మృతదేహం

జిన్నారం(పటాన్‌చెరు): కుక్కను తప్పించబోయి ప్రమాదానికి గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్‌ఐ విజయకృష్ణ వివరాల ప్రకారం హత్నూర మండలం సిరిపురం గ్రామానికి చెందిన శివకుమార్ (36) పౌరోహిత్యం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 9న సిరిపురం నుంచి హైదరాబాద్‌కు బైక్‌పై వెళుతుండగా గుమ్మడిదల వద్ద అడ్డుగా వచ్చిన కుక్కను తప్పించబోయి కింద పడ్డాడు. గాయపడిన శివకుమార్ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రేబీస్ వ్యాధితో వ్యక్తి..


రితీశ్‌కుమార్ మృతదేహం

చేగుంట(తూప్రాన్): రేబీస్ వ్యాధితో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని అనంతసాగర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన రితీశ్‌కుమార్(40) ఉపాధి నిమిత్తం మండలంలోని అనంతసాగర్‌లో 20ఏళ్లుగా ఉంటున్నాడు. స్థానిక యువతిని వివాహం చేసుకొని పరిశ్రమలో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆరు నెలల క్రితం రితీష్‌ను కుక్క కరిచింది. టీకా అంటే భయంతో రేబీస్ నివారణ టీకాలు వేయించుకోలేదు. దీంతో ఇటీవల అస్వస్థతకు గురయ్యాడు. ఆస్పత్రికి తీసుకెళ్లగా, చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు.

వేర్వేరు ఘటనల్లో ఐదుగురి మృతి

వేర్వేరు ఘటనల్లో ఐదుగురు మృతిచెందారు. కొమురవెల్లిలో దైవదర్శనానికి వెళ్లిన వృద్ధుడు, అనుమానాస్పద స్థితిలో లారీడ్రైవర్, ప్రమాదవశాత్తు చెరువులో పడి వాచ్‌మెన్, పాముకాటుతో మహిళ, మద్యం సేవించిన కూలీ కల్వర్టుపై నుంచి పడి మృతిచెందారు.

దైవ దర్శనానికి వచ్చి..


పొలంలో ఎల్లయ్య మృతదేహం

కొమురవెల్లి(సిద్దిపేట): దైవదర్శనానికి వచ్చిన వ్యక్తి పొలంలో పడి మృతిచెందిన ఘటన కొమురవెల్లిలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ చంద్రమోహన్ వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పోచారం గ్రామానికి చెందిన సంకేపల్లి జంగయ్య(62) కుటుంబంతో కలిసి శనివారం కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చారు. గది అద్దెకు తీసుకున్న కుటుంబసభ్యులు దైవదర్శనం కోసం సిద్ధమవగా.. తనకు ఆరోగ్యం బాగోలేదని, దర్శనానికి రానని జంగయ్య తెలిపాడు. దీంతో కుటుంబసభ్యులు అంతా దర్శనం కోసం వెళ్లి తిరిగి వచ్చి చూడగా జంగయ్య కనబడలేదు. స్థానికుల సమాచారంతో ఆలయ పరిసరాల్లోని వ్యవసాయ బావి వద్ద మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు కుటుంబసభ్యులకు తెలిపారు. వారు వెళ్లి చూసి జంగయ్యగా నిర్ధారించారు. దారి తప్పి పొలంలోకి వెళ్లి పడి చనిపోయి ఉంటాడని మృతుడి కుమారుడు రాజ్‌కుమార్ తెలిపాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కల్వర్టు వద్ద లారీ డ్రైవర్..

పటాన్‌చెరు టౌన్: లారీ డ్రైవర్ మృతిచెందిన సంఘటన భానూర్–బీడీఎల్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్‌ఐ మహేశ్వర్ రెడ్డి కథనం ప్రకారం.. రామచంద్రాపురం మండలం వెలమెలతాండకు చెందిన కడావత్ రవి(41) లారీ డ్రైవర్‌గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం డ్రైవింగ్‌కు వెళుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. ఘణపూర్–నందిగామ దారిలో బీటీరోడ్డు కల్వర్ట్ కింద మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, మృతుడి భార్య సుశీల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


రవి మృతదేహం

చెరువులోపడి వాచ్‌మెన్..


పరశురాములు (ఫైల్)

దుబ్బాకరూరల్: ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని పద్మనాభునిపల్లి గ్రామంలో జరిగింది. ఎస్‌ఐ మహేందర్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మండల పరశురాములు(42) మిరుదొడ్డి ఎస్సీ హాస్టల్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. శనివారం రాత్రి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు వెతికిన ఆచూకీ లభించలేదు. ఆదివారం ఉదయం గ్రామ శివారులో చెరువు వద్ద బట్టలు, చెప్పులు కనిపించాయి. ఈత గాళ్ల సహాయంతో గాలించగా పరశురాములు మృతదేహం లభించింది. కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెంది ఉంటాడని భావిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుడి భార్య రేణవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

పాము కాటుతో మహిళ..

కొండపాక(గజ్వేల్): పాము కాటుతో వ్యవసాయ కూలీ మృతి చెందిన ఘటన కొండపాక మండలం మర్పడ్గలో చోటు చేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం మర్పడ్గ గ్రామానికి చెందిన కారం కనుకవ్వ(46) ఆదివారం ఉదయం అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వరి పొలంలో కూలీ పనికి వెళ్లింది. చేనిలో పని చేస్తుండగా పాటు కాటు వేసింది. చుట్టుపక్కల వారు వెంటనే కనుకవ్వను సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా, చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతురాలికి భర్త, కూతురు, కుమారుడు ఉన్నారు.


కనకవ్వ (ఫైల్)

మద్యం తాగి..


ఘటనా స్థలంలో మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ జార్జ్

టేక్మాల్(మెదక్): టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి మృతిచెందాడు. ఎస్‌ఐ రమేష్ వివరాల ప్రకారం అల్లాదుర్గం మండలం ముప్పారం గ్రామానికి చెందిన రామోజిపల్లి ఆగమయ్య(40) కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. మద్యం సేవించే అలవాటున్న ఆగమయ్య అప్పుడప్పుడు ఇంటికి వెళ్లకుండా ఎక్కడపడితే అక్కడే నిద్రించేవాడు. ఈ నెల 13న సాయంత్రం మద్యం సేవించి ఇంటికి రాలేదు. కుటుంబసభ్యులు వెతకగా ఆచూకీ లభించలేదు. ఆదివారం బొడ్మట్‌పల్లి శివారు ముప్పారం రోడ్డు కల్వర్టు కింద పడి తలకు, మెడకు గాయాలై మృతిచెంది కనబడ్డాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి, మృతుడి భార్య పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఘటనా స్థలాన్ని అల్లాదుర్గం సీఐ జార్జ్, ఎస్‌ఐ ప్రవీణ్‌రెడ్డి పరిశీలించారు.

సాక్షి సంగారెడ్డి

సోమవారం । 15 । మే । 2023



భళా.. బాలసంస్కార్ 8లో

ఆటలు, ఆచారాలు, వ్యవహారాలతో పాటు క్రీడలు, తదితర అంశాలపై చిన్నారులకు మెళకువలు నేర్పించేందుకు సిద్దిపేట వ్యాస మహర్షి యోగా సొసైటీ బాల సంస్కార్ కృషి చేస్తోంది.



ఆదమరిస్తే అంతే..

అందోల్–జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదుట మురుగు నిల్వ ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 9లో

అందరికీ నెగెటివ్

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం ముగ్గురికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు చేశారు. అందులో అందరికీ నెగెటివ్ వచ్చిందని టెస్టుల నిర్వాహకుడు మనోహర్ తెలిపారు. ఆర్టీపీసీఆర్ టెస్టులు చేయలేదన్నారు.

న్యూస్‌రీల్

ఆలయ సందర్శన



పూజలో కలెక్టర్ దంపతులు

సంగారెడ్డిటౌన్: సంగారెడ్డి పట్టణ శివారులోని వైకుంఠపురంలో ఆదివారం హనుమజ్జయంతి వైభవంగా నిర్వహించారు. కలెక్టర్ డాక్టర్ శరత్ స్వామివారిని దర్శించుకొని పూజ చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు వరదాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి ఉదయం పంచామృతాలతో ప్రత్యేక అభిషేకం, హోమం, సుందరకాండ పారాయణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

బోరంచ నల్లపోచమ్మ ఆలయంలో భక్తుల కిటకిట



అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలో భక్తులు

మనూరు(నారాయణఖేడ్): బోరంచ నల్లపోచమ్మ ఆలయం ఏడువారాల జాతర కొనసాగుతోంది. మూడో ఆదివారం ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు భారీగా తరలి వచ్చిన అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి బోనాల సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ ఎండోమెంట్ అధికారులు వసతులు కల్పించారు.

జాతీయ ఉత్తమ సామాజిక సేవా అవార్డు ప్రదానం



అవార్డు అందుకుంటున్న రామకృష్ణ

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): జాతీయ ఉత్తమ సామాజిక సేవా అవార్డును మాజీ మంత్రి పుష్పలీల, ఏసీపీ రాందాస్ చేతుల మీదుగా అందుకున్నట్లు మండల పరిధిలోని నిజాంపూర్(కే)ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు పాత్రు రామకృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మదర్స్ డే పురస్కరించుకొని వల్లూరి ఫౌండేషన్ విద్యారంగంలో తాను చేసిన సేవలకు గుర్తించి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారన్నారు. బంగారు నంది విగ్రహంతో పాటుగా మేమంటోను అందజేసి ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. కార్యక్రమానికి రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారన్నారు. సమాజంలో అమ్మ పాత్ర చాలా గొప్పదని, సమాజంలో గొప్పవారు కావటానికి విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారని తెలిపారు. ఎమ్మెల్సీ రఘోత్తమ రెడ్డి, మండల విద్యాధికారి అంజయ్య, నిజాంపూర్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ స్వప్న, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించినట్లు చెప్పారు. వల్లూరి ఫౌండేషన్ గ్రూప్ చైర్మన్ శ్రీనివాస్ రాజుకు ఉపాధ్యాయుడు రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

కేతకిలో భక్తుల పూజలు



కేతకి ఆలయంలో భక్తుల సందడి

ఝరాసంగం(జహీరాబాద్): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం సెలవురోజు కావటంతో తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. భక్తులు అమృత గుండంలో పుణ్యస్నానాలు ఆచరించి, గుండంలోని జలలింగానికి పూజలు చేశారు. అనంతరం పార్వతీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. స్వామి వారి ప్రత్యేక పూజల్లో భాగంగా అభిషేకం, ఆకు పూజ, గుండం పూజ, వాహన తదితర పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

ట్రిపుల్‌ఆర్ ముందడుగు

ఉమ్మడి జిల్లాకే ఫస్ట్ చాన్స్

తొలి విడత రోడ్డు నిర్మాణం ఇక్కడే	ఇప్పటికే త్రీడీ నోటిఫికేషన్ రిలీజ్

తేలనున్న భూసేకరణ లెక్క



గజ్వేల్: ఉమ్మడి జిల్లాకు రీజినల్ రింగ్‌రోడ్డు (ట్రిపుల్ఆర్) తొలిచాన్స్ దక్కినట్లే. ఫస్ట్‌ఫేస్‌లో తూప్రాన్–సంగారెడ్డి మార్గంలో సుమారు 60 కిలో మీటర్ల రోడ్డు నిర్మించనున్నారు. అయితే పూర్తి స్థాయి త్రీడీ నోటిఫికేషన్ వెలువడితే భూసేకరణ.. పరిహారం లెక్కలు తేలనున్నాయి.

మూడు జిల్లాల్లో..

- ఉమ్మడి మెదక్ జిల్లాలోని సిద్దిపేట, మెదక్, సంగారెడ్డిలో ట్రిపుల్ఆర్ పనుల క్షేత్రస్థాయి కార్యాచరణ మొదలైంది.
- రీజినల్ రింగు రోడ్డు 110 కిలో మీటర్లలో విస్తరించనున్నారు. దీని కోసం 14 మండలాల్లో 73కిపైగా గ్రామాల్లో భూసేకరణ జరగనుంది.
- జగదేవ్‌పూర్–గజ్వేల్–తూప్రాన్–నర్సాపూర్–సంగారెడ్డి మీదుగా కంది వరకు రోడ్డు విస్తరించనున్నారు.
- ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి కాగా త్రీడీ గెజిట్ నోటిఫికేషన్ జారీ కావాల్సి ఉంది.

భూ సేకరణ మరింత వేగం

గజ్వేల్ డివిజన్‌తోపాటు ఉమ్మడి జిల్లాలోని పలుచోట్ల ట్రిపుల్‌ఆర్‌కు సంబంధించి పూర్తిస్థాయి త్రీడీ నోటిఫికేషన్ త్వరలో వెలువడనున్నది. ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు. నోటిఫికేషన్ విడుదలైతే భూసేకరణ మరింత వేగంగా ముందుకు సాగనుంది. రైతులకు నష్ట పరిహారం అందించే అవకాశమూ ఉంది.

- విజయేందర్‌రెడ్డి, గజ్వేల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

పరిహారం ఎలా?

పరిహారం పంపిణీకి 2013 చట్టం ప్రకారం ముందుకెళ్తారా? ఇతర మార్గాలను అనుసరిస్తారా? అనేది తేలాల్సి ఉంది.

- తూప్రాన్, నర్సాపూర్, సంగారెడ్డి డివిజన్ల పరిధిలో మరో 700 ఎకరాలకుపైగా భూమి సేకరించనున్నారు. సంగారెడ్డి, అందోల్, జోగిపేట ప్రాంతాలకు చెందిన పాక్షిక నోటిఫికేషన్ ఇటీవలే వెలువడింది.
- గజ్వేల్ డివిజన్ పరిధిలోని జగదేవ్‌పూర్ మండలం పీర్లపల్లి, ఇటిక్యాల, అలిరాజపేట, మర్కూక్ మండలం అంగడికిష్టాపూర్, చేబర్తి, ఎర్రవల్లి, పాములపర్తి, గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్, ముట్రాజ్‌పల్లి, సంగాపూర్, మక్తమాసాన్‌పల్లి, బంగ్లావెంకటాపూర్, వర్గల్ మండలం మైలారం, జబ్బాపూర్, నెంటూర్, రాయపోల్ మండలం బేగంపేట, ఎల్కల్ గ్రామాల్లో 980 ఎకరాల భూమి సేకరించనున్నారు.

తూప్రాన్ టు సంగారెడ్డి

- తొలివిడత రోడ్డు నిర్మాణం ఉమ్మడి జిల్లాలోనే ప్రారంభించాలని నేషనల్ హైవే అథారిటీ (జాతీయ రహదారుల సంస్థ) నిర్ణయించింది.
- ముందుగా తూప్రాన్ టు సంగారెడ్డి వరకు 60 కిలో మీటర్ల రోడ్డు నిర్మించనున్నారు.
- ఇదే కార్యాచరణను అధికారులు ట్రిపుల్‌ఆర్ ఉత్తర భాగంలోని ఇతర డివిజన్లకు వర్తింపజేయనున్నారు.

క్రీడలపై యువత ఆసక్తి పెంచుకోవాలి

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



ట్రోఫీ అందుకున్న క్రీడాకారులతో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు): విద్యార్థి దశ నుంచే యువత క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. జిన్నారంలో నెల రోజులు నిర్వహిస్తున్న జీఎంఆర్ ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే నగదు బహుమతి, ట్రోఫీలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు. గ్రామీణ యువతను క్రీడల్లో ప్రోత్సహించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. శిక్షణను పొంది యువకులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చాలన్నారు. క్రీడలను అభివృద్ధి చేసేందుకు ప్రతీ గ్రామంలో ప్రభుత్వం క్రీడాప్రాంగణాలను ఏర్పాటు చేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశంగౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వైభవంగా హనుమజ్జయంతి

పంచముఖ హనుమాన్‌కు లక్ష తమలపాకులతో అర్చన



విశేష అలంకరణలో పంచముఖ ఆంజనేయ స్వామి



అన్నదాన కార్యక్రమానికి విరాళం ఇస్తున్న నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరుటౌన్: పటాన్‌చెరు పరిధిలో హనుమాన్ జయంతి వైభవంగా జరిగింది. పట్టణంలోని శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం, టోల్‌గేట్ సమీపంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచముఖ హనుమాన్ దేవాలయంలో ఉదయం 6 గంటలకు స్వామివారికి పంచామృత అభిషేకం, లక్ష తమలపాకులతో అర్చన చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ స్వామి వారిని దర్శించుకొని, అన్నదాన కార్యక్రమానికి రూ.50 వేలు విరాళంగా అందజేశారు. ఆలయ అధ్యక్షుడు విరుపాక్ష, సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్, బీజేపీ నేత, అమీన్‌పూర్ కౌన్సిలర్ ఎడ్ల రమేశ్, పటాన్‌చెరు సీఐ వేణుగోపాల్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న గిరిజనులు

సంగారెడ్డి మున్సిపాలిటీ: బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం పుల్కల్ మండలం లాల్ సింగ్ నాయక్ తండాలో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్ మాట్లాడారు. లంబాడాల హక్కుల సాధనకు గిరిజన సంక్షేమ సంఘం 14 ఏళ్లుగా ఎన్నో పోరాటాలు చేశామన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించాలని 2012లో 48 గంటల ఉపవాస దీక్ష, 2014లో వంద కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టమన్నారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేందర్ నాయక్, గిరిజన సంక్షేమ సంఘం జిల్లా నాయకులు రాథోడ్, రామ్ చందర్ నాయక్, బ్యాతోల్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం అందోల్ నియోజకవర్గ అధ్యక్షుడు దినేష్ నాయక్, లాల్ సింగ్ నాయక్ తండా గిరిజన సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షుడు నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ బహిరంగ సభ



ఏర్పాట్లను పరిశీలిస్తున్న చాడ వెంకట్‌రెడ్డి

హుస్నాబాద్: హుస్నాబాద్‌లో సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. పట్టణంలోని బస్ డిపో గ్రౌండ్‌లో ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను ఆదివారం ఆపార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి పరిశీలించారు. సుమారు 30 వేల మంది సభకు హాజరవుతారని ఆయన చెప్పారు. సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్, నాయకులు గడిపె మల్లేశ్, కొయ్యడ సృజన్ కుమార్, జాగిరి సత్యనారాయణ, కొమ్ముల భాస్కర్, జనార్దన్ తదితరులు ఉన్నారు.

నాచగిరి.. భక్తజన సిరి



వర్గల్(గజ్వేల్): నాచగిరి క్షేత్రం ఆదివారం భక్తులతో పోటెత్తింది. దంపతులు భక్తిశ్రద్ధలతో సత్యదేవుని వ్రతమాచరించారు. గర్భగుడిలో స్వామివారిని దర్శించుకుని తరించారు. ఆలయ సిబ్బంది భక్తులకు ఇబ్బంది కలగకుండా పర్యవేక్షించారు. క్షేత్రంలో 5 కల్యాణాలు, 19 అభిషేకాలు, 26 సత్యనారాయణ వ్రతాలు జరగగా, 3000 మందిపైగా భక్తులు నాచగిరీశుని దర్శించుకున్నట్లు ఆలయ సీనియర్ అసిస్టెంట్ సుధాకర్‌గౌడ్ తెలిపారు.

ఐకేపీ వీఓఏల సమస్యను వెంటనే పరిష్కరించాలి



కుటుంబ సభ్యులతో కలిసి సమ్మె చేస్తున్న ఐకేపీ వీఓఏలు

కొండాపూర్(సంగారెడ్డి): ఇందిరా క్రాంతి పథకంలో పనిచేస్తున్న వీఓఏల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వీఓఏల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఐకేపీ వీఓఏలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కుటుంబ సభ్యులతో కలిసి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం ఐకేపీ వీఓఏలు గత 38 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. నెలకు రూ.3900 గౌరవ వేతనంతో కుటుంబాలను ఏ విధంగా పోషిస్తామని ప్రశ్నించారు. వీఓఏలకు కనీస వేతనంగా రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు ఉద్యోగ భద్రత, బీమా సౌకర్యం కల్పించాలన్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమం కొనసాగిస్తామని, వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సమ్మెలో ఐకేపీ వీఓఏలు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మల్లన్న సన్నిధిలో భక్తుల రద్దీ

కొమురవెల్లి మల్లన్న సన్నిధి ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారిని సుమారు 10 వేల మంది దర్శించుకున్నారు. కేశఖండ, అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడిబియ్యం, గంగిరేణి చెట్టు వద్ద ముడుపులు చెల్లించుకున్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత కుటుంబ సమేతంగా మల్లన్నను దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు మహాదేవుని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

- కొమురవెల్లి(సిద్దిపేట)

కొత్త సారథి ఎవరు?

- కొద్ది నెలల క్రితమే ముగిసిన ప్రస్తుత అధ్యక్షుడి పదవీకాలం
- త్వరలో ప్రకటిస్తారంటున్న బీజేపీ వర్గాలు
- నాయకుల నుంచి అభిప్రాయ సేకరణ
- సమర్థవంతమైన నేతకు పదవి దక్కే అవకాశం



సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి : బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా కొత్త వారిని నియమించనున్నారు. ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న నరేందర్‌రెడ్డి పదవీకాలం కొన్ని నెలల క్రితమే ముగిసింది. దీంతో కొత్త వారిని ఈ పదవిలో నియమించే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎన్నికలు దగ్గరలో ఉన్న నేపథ్యంలో పార్టీ రాష్ట్ర నాయకత్వం త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ఎలాగైనా అధికారం చేజిక్కించుకునేందుకు ఉవ్విళ్లూరుతున్న కమలనాథులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా నిరుద్యోగమార్చ్ వంటి ప్రత్యేక నిరసన కార్యక్రమాలను చేపట్టింది. జిల్లా విషయానికి వస్తే ఆ ఉత్సాహం కనిపించడం లేదు. జిల్లాలో దాదాపు అన్ని నియోజకవర్గాల్లో సరైన నాయకత్వ సమస్యను ఎదుర్కొంటున్న బీజేపీ, ఉన్న నేతలను సమన్వయం చేయగలిగే సత్తా ఉన్న వారిని జిల్లా అధ్యక్షుడిగా నియమించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

వరుస వైఫల్యాలు..

జిల్లాలో బీజేపీ కార్యక్రమాల విషయంలో వైఫల్యాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. ఇటీవల పార్టీ జిల్లా కొత్త కార్యాలయం ప్రారంభ కార్యక్రమం నిర్వహణ తీరు తీవ్ర విమర్శలకు దారితీసింది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఇతర జాతీయ, రాష్ట్ర నేతలు హాజరుకానున్న కార్యక్రమం నిర్వహణను జిల్లా నాయకత్వం పూర్తిగా గాలికొదిలేయడం అప్పట్లో రాష్ట్ర నాయకత్వాన్ని ఆగ్రహానికి గురిచేసింది. ఈ కార్యక్రమం నిర్వహణ లోపాల విషయంలో బండి సంజయ్ తీవ్ర స్థాయిలో మందలించడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తాజాగా టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలను నిరసిస్తూ నిర్వహించిన నిరుద్యోగమార్చ్ కార్యక్రమం కూడా ఆశించిన మేరకు విజయవంతం కాలేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఏ నియోజకవర్గం నుంచి కూడా పెద్దగా పార్టీ శ్రేణులు తరలిరాలేదు. మరోవైపు ఆదేశాల మేరకు నిర్వహించే కార్యక్రమాలు కూడా జిల్లా నాయకత్వం మమ అనిపిస్తుండటం కూడా పార్టీ శ్రేణుల్లో ఆశించిన మేరకు ఉత్సాహాన్ని నింపలేకపోతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

సమన్వయ లోపాలు..

జిల్లాలో ఒకటీ రెండు చోట్ల మినహా మిగిలిన నియోజకవర్గాల్లో బీజేపీ నాయకత్వ సమస్యను ఎదుర్కొంటోంది. ఎమ్మెల్యేగా గెలిచే స్థాయి నాయకులు లేరు. అసలే అంతంత మాత్రంగా ఉన్న నాయకత్వంలో అంతర్గత కుమ్ములాటలు ఆ పార్టీ పరువును రచ్చకీడుస్తున్నాయి. ఆ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు పలుమార్లు బహిరంగంగానే బాహాబాహీకి దిగిన ఘటనలు పార్టీ పరువును బజారున పడేసేలా చేశాయి. ఇలా ఉన్న నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేయడంలో జిల్లా నాయకత్వం పూర్తిగా విఫలమవుతోందనే భావన వ్యక్తమవుతోంది. ఎన్నికలకు కొద్ది నెలలే ఉండటంతో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకోగలిగే నేతలకు పార్టీ పగ్గాలు అప్పగించే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. జిల్లా అధ్యక్షులుగా ప్రధానంగా మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్, సంగారెడ్డి నియోజకవర్గం ఇన్‌చార్జి రాజేశ్వర్ రావు దేశ్‌పాండే, మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్‌గౌడ్, రాష్ట్ర నాయకుడు అంజిరెడ్డి వంటి నేతల పేర్లు వినిపిస్తున్నాయి. వీరు కాకుండా మరో నేతకు పదవి దక్కే అవకాశం లేకపోలేదనే అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. కాగా జిల్లా అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలనే దానిపై పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే అభిప్రాయ సేకరణ కూడా చేపట్టింది. జిల్లా నాయకత్వ మార్పు ఉంటుందని, త్వరలోనే కొత్త అధ్యక్షుడిని ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు పార్టీ నాయకులు పేర్కొంటున్నారు.